RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 260 గురువారం, అక్టోబర్ 08, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ

అభివృద్ధి పనులు

రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, అక్టోబర్ 7: మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ మేరకు ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంచిరేవులలో ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధి పనులకు రూ.948.65 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆలయ సముదాయంలో రాజగోపురాలు, యాగశాల, పుష్కరిణి తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.159.62 కోట్లు కేటాయించింది. 30 మీటర్లు.. 100 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్‌విండ్ విల్లాస్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ ఆరు లేన్ల రహదారి గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాంతాలకు అనుసంధానం కానుంది. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ రోడ్ నెట్‌వర్క్‌తో ఓంకారేశ్వర ఆలయ సముదాయానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించనున్నారు.మరో కీలక నిర్ణయం మూసీ ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంచిరేవుల కమిటీని ఏర్పాటు చేసింది. రూ.700 కోట్ల ఆలయ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ కమిటీ సాంకేతిక మార్గదర్శకత్వం అందించనుంది. డిజైన్లు, డీపీఆర్‌లు, రేట్లు, టెండర్లపై కమిటీకి కీలక బాధ్యతలు అప్పగించారు

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో మోదీ

రాజీనామా చేయించాలి

● రాహుల్ గాంధీ దిల్లీలో ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా నిరంకుశత్వానికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.



న్యూ ఢిల్లీ :దిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనలను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా నిరంకుశత్వానికి నిదర్శమని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేసిన రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు యత్నించిన రేవంత్‌రెడ్డి, కేరళం సీఎం సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల చర్యను రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో తప్పుపట్టారు."ఇది కాంగ్రెస్ సమస్య కాదు, ఈ దేశ ప్రజల సమస్య అందుకే ప్రధాని మోదీ మీరు భావోద్వేగానికి గురికాకండి. జ్ఞానేశ్‌కుమార్‌తో రాజీనామా చేయించండి. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, పేద ప్రజలు ఓటు వేసేందుకు ఈ ఎన్నికల సంఘాన్ని ఉపయోగించండి. లేకపోతే ఈ ఉద్యమం ఆపేది లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో రోడ్డు నుంచి పార్లమెంట్ దాకా, ఏం జరిగినా సరే, మేము నిశ్చబ్దంగా కూర్చోం. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఇండియా కూటమి నేతలంతా రోడ్ల మీదకు వస్తారు. అందుకే మేం డిమాండ్ చేస్తున్నాం, జ్ఞానేశ్‌కుమార్‌తో నరేంద్ర మోదీ రాజీనామా చేయించాలి" – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎంసర్?ను తక్షణమే నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్‌గా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారని, ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారని సీఎం విమర్శించారు. రాహుల్‌గాంధీకి మద్దతుగా జగ్గారెడ్డి దీక్షరాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం బండి సంజయ్ నోట

ఆసక్తికర మాటలు!



హైదరాబాద్:కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు.ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

దిల్లీలో మరోసారి

ఉద్రిక్త వాతావరణం



న్యూ ఢిల్లీ :
దిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఇండీ కూటమి ఎంపీలు మరోసారి ఆందోళన చేపట్టారు. మొదట ఓ హోటల్‌లో సమావేశమైన నేతలు, తర్వాత బస్సులో ఎన్నికల సంఘం కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అవమానిస్తోందని ఆరోపించారు. ఈసీ అరాచకాలను దేశం మట్టుత్తం ప్రచారం చేస్తామన్న ఆయన, కేంద్ర ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గేది లేదని తెలిపారు. జజుజ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మంగళవారం ఈసీని కలుద్దామని 300 మంది ఎంపీలం వెళ్లామన్న రాహుల్‌గాంధీ, తమను పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదన్న రాహుల్, ఆయన రాజీనామా చేసేవరకూ పోరాటం కొనసాగిస్తాన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తనపై పెట్టే కేసులను పతకాలుగా భావిస్తానని తెలిపారు.లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈసీని కలవాలనుకున్నాం. కానీ వారు మమ్మల్ని కలవడానికి నిరాకరించారు. దిల్లీ పోలీసులు మమ్మల్ని అడ్డుకుని అక్కడ నిరసన తెలపడానికి వీల్లేదని చెప్పారు. అయితే, ఈ రోజు మేము నిర్దిష్ట నిరసన స్థలమైన 'జంతర్ మంతర్'కు వెళ్లి ఆందోళనకు దిగుతాం. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదు. జంతర్‌మంతర్ వద్ద కూర్చుని దేశానికి ఒక విషయాన్ని స్పష్టం చేయాలనని అనుకుంటున్నాం.

ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రస్థానంపై

ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం



అమరావతి, అక్టోబరు 7 :
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం (బుధవారం) సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించారు. 12 అజెండా అంశాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ అజెండా పూర్తి అయినా వెంటనే ఇతర అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఏపీ మంత్రి మండలి తీర్మానం ప్రవేశపెట్టింది. మోదీ పరిపాలనను ప్రశంసిస్తూ సీఎం, మంత్రులు మాట్లాడారు. మోదీ పరిపాలనను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ప్రశంసించారు. ఆయనను అభినందిస్తూ చేసిన రెండు పేజీల తీర్మానాన్ని చదివి మంత్రి నారా లోకేశ్ వినిపించారు. సీఎంగా, ప్రధానిగా 25 ఏళ్ల పనిచేసి ప్రజలను మెప్పించడం సామాన్యమైన విషయం కాదని సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. మనం కూడా 25 ఏళ్ల వరుసగా పాలనలో ఉండలేకపోయామని ప్రస్తావించారు. కొంతమంది సీఎంగా 25 ఏళు తీసుకురాలేకపోయారని చెప్పుకొచ్చారు. కానీ జనాన్ని మెప్పించి పరిపాలన చేయడమే గాకుండా సంస్కరణలు కూడా చేసి జనాన్ని మోదీ ఒప్పించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వాధిపతిగా 25 ఏళ్ల పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రధాని మోదీ పాలనా సంస్కరణలు, కట్టుబాట్లను స్ఫూర్తిగా తీసుకుని ఆయా జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారని అన్నారు.

యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది..


రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

హైదరాబాద్, అక్టోబర్ 7: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్రతిష్ఠ పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోను ప్రైవేటుపరం చేస్తారని కొందరు రాస్తున్నారని.. దాన్ని మరికొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ మీద ప్రేమ ఉంటే నష్టం చేసే ప్రచారం మానాలని హితవుపలికారు. విద్యుత్ సరఫరాపై ప్రతిపక్షాలు బురదజల్లి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. తమకు రాజకీయాల లబ్ధి కంటే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేశారు.యాదాద్రి పవర్ ప్లాంట్ భారం పాపం ఎవరిదని భట్టి ప్రశ్నించారు. ఎక్కడైనా కోల్ లింకేజి చేసుకుని థర్మల్ పవర్ ప్లాంట్ పెడతారని.. సింగరేణి నుంచి కోల్ సరఫరా చేయిస్తామని చెప్పి యాదాద్రి ప్లాంట్ మొదలు పెట్టారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కానీ దానికి కావాల్సిన +9 కోల్ సింగరేణి వద్ద లేదని అన్నారు. అయినా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రాజెక్ట్ మొదలు పెట్టారని ఆరోపించారు. యాదాద్రికి ప్రతి ఏటా 14 మిలియన్ టన్నుల కోల్ అవసరమని.. 7 మిలియన్ టన్నుల కోల్ సింగరేణి నుంచి సరఫరా చేస్తామని ఎంఓయూ చేశారని గుర్తుచేశారు. మరో 50శాతం కోల్ ఇంపోర్ట్ చేసుకుంటామని అన్నారని తెలిపారు.



తెలంగాణను అత్యుత్తమ పెట్టుబడి

గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి



హైదరాబాద్, అక్టోబరు 7 :
పెట్టుబడులను ఆకర్షించేందుకు సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాన్ని సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సచివాలయంలో (బుధవారం) నిర్వహించారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎస్ ఆదేశించారు.

తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

రెండు డీఏలు మంజూరు



హైదరాబాద్, అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది. అలాగే జూలై 2024 నుంచి డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2015 పే స్కేల్ ఉద్యోగులకు కూడా డీఏ 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచింది. యూజీసీ, ఏఐసీటీఈ పే స్కేళ్ల ఉద్యోగులకు కూడా డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2016 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 46 శాతం నుంచి 50 శాతానికి, జూలై 2024 నుంచి డీఏ 50 శాతం నుంచి 53 శాతానికి పెంచింది. అలాగే 2006 పే స్కేల్ ఉద్యోగుల కు డీఏ 230 శాతం నుంచి 239 శాతానికి, జూలై 2024 నుంచి 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.పెంచిన డీఏ అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1న చెల్లించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకా యిలను 33 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లిం చనుంది. అదే విధంగా జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయి లను 27 వాయిదాల్లో చెల్లింపులు జరుపనుంది. డీఏ జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

కేంద్ర ఎన్నికల కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలి..

● ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్



షాద్ నగర్, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన కేంద్ర ఎన్నికల సంఘం విధానాలపై నిప్పులు చెరిగారు. దేశంలో అమలవుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, ఓటర్ల జాబితా సవరణలో జరుగుతున్న అక్రమాలపై విద్యార్థి లోకం మౌనంగా ఉండదని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, ఒక్క ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించగల శక్తి కలిగి ఉంటుందని శ్రీకాంత్ తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు గల్లంతవుతున్నాయని ఆయన ఆరోపించారు. దశాబ్దాలుగా ఓటు హక్కు కలిగి ఉండి, అన్ని రకాల అధికారిక ధృవీకరణ పత్రాలు ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రత్యేక ప్రక్రియలో పేర్లు మాయమవడం వెనుక కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. పదేపదే ఓటర్లను ఇబ్బందులకు గురిచేయడం పాలకుల దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనమని ధ్వజమెత్తారు.ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ డిమాండ్ చేసింది. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి కూడిన పాత పద్ధతి ప్రకారమే ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం అధికార బలంతో తీసుకొచ్చిన నియామక చట్టాలు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పని హెచ్చరించారు. అర్హులైన పౌరుల పేర్లు జాబితా నుంచి తొలగిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు.ఓటు హక్కు కల్పించడంలో జాబితా రూపకల్పనలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పష్టమైన అవకాశం కల్పించాలని, పారదర్శకత లేని విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తేల్చిచెప్పారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రతి చర్య నిష్పక్షపాతంగా ఉండాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకం పెద్దఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఓటు మా హక్కు, ప్రజాస్వామ్యం మా బాధ్యత అనే నినాదంతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్, రామ్ చరణ్, తరుణ్ బబ్లు, రవీంద్ర, వంశీ, ధను, భాను, విష్ణు, భరత్, జగదీష్, సాయికిరణ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన - ఎమ్మార్పీఎస్ నాయకులు



వికారాబాద్, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ భరత్ సింహారెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కేశపల్లి సునీత రాములు మాదిగ, వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షురాలు ఎర్రోళ్ల పుష్పరాని మాదిగ, పూడూరు మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఏసు మాదిగ, మేడిపల్లికలాన్ గ్రామ అధ్యక్షుడు సైదుకుపల్లి రవికుమార్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణాభివృద్ధికి కమిషనర్ తీసుకుంటున్న చొరవ అభినందనీ యమని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ యంత్రాగం మరింత క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా నిరుపేద, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అహంకారపూరిత వ్యాఖ్యలు మానుకోవాలి..

- స్పీకర్‌ను కించపరిస్తే ఊరుకునేది లేదు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి,

వికారాబాద్, అక్టోబర్ 08(తెలంగాణ డైలీ న్యూస్) :



ఓడిపోయిన బాధలో, ప్రజలు తిరస్కరించారనే ఫ్రస్ట్రేషన్‌లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దొర అని పిలవడం ఆయన సంస్కార హీనతకు నిదర్శనమని మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూధరూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నోరు జారిన మాజీ ఎమ్మెల్యే.ధరూర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి మాట్లాడుతూ స్పీకర్ ని కించపరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదు. పదేళ్లు అధికారంలో ఉండి వికారాబాద్ ను అభివృద్ధి చేయకుండా భ్రష్ట పట్టించిన మీరు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తారా..మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పేదోడికి అన్నం పెడుతున్నాం, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ఇచ్చాం, రైతన్నకు ఉచిత కరెంటు ఇచ్చాం, ప్రతి ఇంటికి సన్న బియ్యం ఇస్తున్నాం. మీరు పదేళ్లు ఏం చేశారు? ఇప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడటం చేతకాక స్పీకర్ పై ఏదుస్తున్నారాఇకపై స్పీకర్ ని గానీ, మా కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ ఇలాంటి భాషతో విమర్శిస్తే ఊరుకునేది లేదు. మీ పద్ధతి మార్చుకోండి. లేదంటే వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీ ఇంటిని ముట్టడించి, మిమ్మల్ని నిర్బంధిస్తాం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

రెవెన్యూ అధికారుల తీరుపై భగ్గుమన్న రైతులు

● షాద్‌నగర్-పరిగి ప్రధాన రహదారిపై రైతుల బైఠాయింపు.

● నిషేధిత జాబితా నుండి ఆంక్షలు ఎత్తేయాలని డిమాండ్.



పరిగి, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :

భూముల రిజిస్ట్రేషన్లపై వికారాబాద్ జిల్లాలో రైతుల తీవ్ర ఆందోళన, భూములను నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్, రెవెన్యూ అధికారుల ఏకపక్ష నిర్ణయాలు తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్ పల్లి, రావులపల్లి, గ్రామాలకు చెందిన రైతులు తమ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ షాద్‌నగర్ – పరిగి ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. గ్రామంలోని పలు సర్వే నంబర్లకు సంబంధించిన భూముల కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు ఏవీ జరగకుండా రెవెన్యూ అధికారులు కావాలనే హోల్డ్‌లో పెట్టారని పలువురు గ్రామ రైతులు తీవ్రంగా ఆరోపించారు. ?లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములను త్యాగం చేయడానికి, ప్రభుత్వానికి ఇవ్వడానికి తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని, ప్రాజెక్టు విషయమై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని రైతులు స్పష్టం చేశారు. అయితే ప్రాజెక్టు పరిధి పోను, గ్రామంలో మిగిలిన భూములను తమ సొంత అవసరాల కోసం అమ్ముకుందామన్నా కూడా రిజిస్ట్రేషన్లు జరగకుండా అధికారులు ఆంక్షలు పెట్టడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లల వివాహాలు జరిపించడానికి, ఉన్నత చదువులకు, అత్యవసర వైద్య ఖర్చుల కోసం ఇతర కుటుంబ అవసరాల నిమిత్తం భూమిని విక్రయించాల్సి వస్తున్నా రిజిస్ట్రేషన్లు కావడం లేదని వాపోయారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్ చేసుకున్న ప్పటికీ, ఆ ప్రక్రియ ముందుకు సాగకుండా అధికారులు కావాలనే వివిధ రకాల ఆటంకాలు కల్పిస్తున్నారని రైతులు మండిపడ్డారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా భూసేకరణ చేపట్టే ముందు గ్రామసభ నిర్వహించి ప్రజలకు పూర్తి వివరాలు తెలపాలని, కానీ ఇక్కడ ఎలాంటి గ్రామసభ నిర్వహించలేదని తెలిపారు. గ్రామస్తులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే, కనీస సమాచారం కూడా లేకుండా ఏకపక్షంగా భూములను నిషేధిత జాబితాలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం గ్రామ రైతులందరి సంపూర్ణ అంగీకారంతో భూములు ఇచ్చేందుకు తాము ఇప్పటికీ సిద్ధంగా ఉన్నామని, కానీ మిగిలిన భూముల రిజిస్ట్రేషన్‌లపై విధించిన అనవసర ఆంక్షలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వేధింపుల కారణంగానే తాము విధిలేని పరిస్థితుల్లో ప్రధాన రహదారిపైకి వచ్చి నిరసన తెలపాల్సి వచ్చిందని రైతులు తేల్చిచెప్పారు.రోడ్డుపై రైతులు బైఠాయించడంతో షాద్‌నగర్ – పరిగి ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళన చేస్తున్న రైతులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసనను విరమించారు. దీంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించబడి రాకపోకలు యథావిధిగా పునరుద్ధరించబడ్డాయి. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి రైతుల భూముల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గంజాయి సాగుపై పోలీసుల ఉక్కుపాదం

కెరమెరి, అక్టోబరు 7 :



జిల్లాలో అక్రమ గంజాయి సాగుపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చటమే లక్ష్యంగా పోలీసులు శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్పీ నితికాపంత్ ఆదేశాల మేరకు డీఎస్పీ బి.ఆశోక్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా లింగాపూర్, సిర్పూరు(యు), కెరమెరి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా సాగు చేస్తున్న 500 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.50లక్షల ఉంటుందని పోలీసులు ప్రకటించారు. గంజాయి సాగుకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై ఆరు కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గతేడాది జిల్లాలో అక్రమ గంజాయి సాగుకు సంబం? దించిన 39 కేసులు నమోదు చేసి 35 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1,134 గంజాయి మొక్కలను స్వా?ధీనం చేసుకొని రూ.1.13 కోట్ల విలువైన మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ సాగులో పాల్గొన్న భూ యాజమానుల్లో 20 మందికి కలెక్టఱ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని నిలిపివేశారు.– ఈ ఏడాది జిల్లాలో..ఈ ఏడాది జిల్లాలో ఇప్పటి వరకు 23 కేసులు నమోదు కావడం విశేషం. ఇందులో కూడా 27 మందిని అరెస్టు చేశారు. రూ.2.36 కోట్ల విలువైన 2,366 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. డ్రై గంజాయిపైనా నిఘా డ్రై గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళా శాలల్లో గంజాయితో ఏర్పడే అనర్థాలపై పోలీసులు శాఖ ప్రత్యేక సమావేశాలను విస్తృతంగా చేపట్టారు. యువకులు పెడ తోవ పట్టకుండా ఉండేం దుకు పోలీసులు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఫలితాన్ని ఇస్తున్నాయి. జిల్లాలో గిరిగ్రామాలపై కూడా పోలీసులు పక్కా నిఘా పెట్టారు. ఎక్కడ గంజాయి సాగు చేసిన కూడా ఎవరిని ఉపేక్షించేది లేదని ఖరాఖండిగా పోలీసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ నితిక పంత్‌ను వివరణ కోరగా జిల్లాలో గంజాయి రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎవరు కూడా గంజాయి సాగు చేయరాదని చెప్పారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి అమ్మకాలు జరిపితే కూడా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెనితిక పంత్‌ను వివరణ కోరగా జిల్లాలో గంజాయి రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామన్నారు. చ్చరించారు. ఇప్పటికే జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మారుమూల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని వివరించారు. గంజాయి సాగు చేస్తే ఎంతటి వారిపైన తప్పకుండా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గంజాయి రహిత సమాజం ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత..

- సంతోషం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు
- కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం

దోమ, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :



వికారాబాద్ జిల్లా దోమ మండలం మల్లేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ముప్పై వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ ను కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు శరత్ కుమార్ రెడ్డి అందజేశారు.
ఈ కార్యక్రమంలో దోమ మండలం ఎంఈఓ వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. వీరితో పాటు అమర్ నాథ్, పీఆర్పీయూ దోమ మండలం అధ్యక్షుడు కేశవులు, బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు. అలాగే మల్లప్ప, మల్లయ్య, మొగులయ్య గౌడ్, చెన్న కిష్టయ్య, అంజిలయ్య, తిరుమలేశ్, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలకు చెరువు శుద్ధీకరణ.

- పరిసరాల పరిశుభ్రతకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు.





దౌల్తాబాద్ అక్టోబర్ 7

రాబోయే బతుకమ్మ పండుగ సంబరాలను పురస్కరించుకుని దౌల్తాబాద్ గ్రామంలో చెరువు, పరిసర ప్రాంతాల శుద్ధీకరణ పనులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగిస్తూ పరిశుభ్రత పనులు కొనసాగిస్తున్నారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో చెరువు వద్దకు వచ్చే అవకాశం ఉండటంతో వారికి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ శుద్ధీకరణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పండుగను ఆనందోత్సాహాలతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.చెరువు పరిసర ప్రాంతాల్లో వ్యర్థాలు, పిచ్చిమొక్కలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతను కాపాడేందుకు సహకరించాలని కోరారు. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ బుద్ద రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు కేంసారం నాగరాజు, పాపగౌని ప్రవీణ్‌గౌడ్, కర్రోల రజిత, మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమల రాజగోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరిగిలో 'సేవా జ్యోతి యాత్ర' భారీ బైక్ ర్యాలీ..

- ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యం - పరిగి బిజెపి నాయకులు





పరిగి, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ కులకచర్ల మండల కేంద్రం నుంచి వికారాబాద్ వరకు వేలాది మంది కార్యకర్తల ఉత్సాహంతో కొనసాగిన సేవా జ్యోతి యాత్ర.ని యోజకవర్గ వ్యాప్తంగా భాగస్వామ్యం: కులకచర్ల, చౌడాపూర్, దోమ, మహమ్మదాబాద్, గండిడ్, పరిగి, పూడూర్ మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు. సేవే సంకల్పం -- ప్రజలే బలం -- బీజేపీయే భవిష్యత్తు" అనే నినాదంతో ముందుకు సాగిన యాత్ర. వికారాబాద్ జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'సేవా జ్యోతి యాత్ర' అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ పిలుపుమేరకు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు గారి నాయకత్వంలో కులకచర్ల మండల కేంద్రం నుంచి వికారాబాద్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పరిగి నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు బీజేపీ జెండాలు చేతబట్టి, పార్టీ నినాదాలతో హోరెత్తించారు. ?ప్రజల్లో సేవా భావాన్ని మరింత విస్తరించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ యాత్రను చేపట్టినట్లు నాయకులు స్పష్టం చేశారు. ?ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ శ్రేణులు నిరంతరం శ్రమిస్తున్నాయన్నారు. కులకచర్ల నుండి వికారాబాద్ వరకు చేపట్టిన ఈ సేవా జ్యోతి యాత్ర ద్వారా పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కార్యకర్తలు విజయం సాధించారని అభినందించారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు.- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలి - డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఈ సందర్భంగా సేవారత్న అవార్డు గ్రహీత బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ... సమాజ సేవయే నిజమైన రాజకీయమని, దీన్ని ఆదర్శంగా తీసుకుని బీజేపీ ముందుకు సాగుతోందని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సేవా జ్యోతి యాత్ర ప్రజల్లో నూతన స్ఫూర్తిని నింపిందని, భవిష్యత్తులో పార్టీని మరింత బలపడేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

- ప్రజల పక్షాన పోరాడే పార్టీ బిజెపి - మారుతి కిరణ్ భూనేటి

ఈ సందర్భంగా పరిగి అసెంబ్లీ ఇన్చార్జి ?బీజేపీ రాష్ట్ర నాయకులు మారుతి కిరణ్ బునేటి మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో బీజేపీ పట్ల ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి చేర్చడంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు. ఈ సేవా జ్యోతి యాత్ర రాబోయే రోజుల్లో పార్టీకి మరింత ఊపు నిస్తుందని, ప్రజల పక్షాన పోరాడేందుకు బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని ధైర్యం చెప్పారు.

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బిజెపి కృషి శరత్ కుమార్ రెడ్డి

ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు కె.ఎస్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ బైక్ ర్యాలీలో పాల్గొనడం పార్టీ బలానికి నిదర్శనమన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీజేపీ సర్కార్ చేస్తున్న కృషి అద్భుతమని కొనియాడారు. ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తామని హామీనిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఘనపూర్ వెంకటయ్య గౌడ్, గిరామోని శ్రీనివాస్, శంకర్ నాయక్, డాక్టర్ జానకిరామ్, గోవింద్ నాయక్, సౌమ్య రెడ్డి, కేశవులు, రాంచందర్, గాదె మహిపాల్, బంధ్యయ్య, ?మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, శ్రీనివాస్, మల్లేష్, నర్సిములు, అనసూయ, బాలకృష్ణ రెడ్డి, రాఘవేందర్, విజయ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలో గంజాయి సాగు

:- పోలీసుల దాడిలో మూడు మొక్కలు స్వాధీనం. నిందితుడిపై కేసు నమోదు

ప్రజా అక్షరం,రామగుండం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఆదేశాల



మేరకు టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ పర్యవేక్షణలో కోటపల్లి ఎస్ఐ శివనీతి రాజశేఖర్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జె.లక్ష్మణరావు పోలీసు సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు ఎదుళ్లబందం గ్రామానికి చెందిన దుర్గం మహేష్ (33), తండ్రి చంద్రయ్య ఇంటి ఆవరణలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న మహేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ సాగు చేస్తున్న మూడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మొక్కలను వ్యవసాయ శాఖ ఏఈఓ పరిశీలించి అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించారు.వీటిలో రెండు మొక్కలు 12 అంగుళాలు,మరో మొక్క 14 అంగుళాల ఎత్తు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.స్వాధీనం చేసుకున్న మూడు మొక్కల విలువ సుమారు రూ.4,600 ఉంటుందని అంచనా వేశారు.గంజాయి సాగు, విక్రయాలు,రవాణా,వినియోగానికి పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రాజశేఖర్ సూచించారు.

పరిగిలో నకిలీ బంగారం మోసం గుట్టు రట్టు.

- ఏపీకి చెందిన నలుగురు మోసగాళ్ల అరెస్ట్..

- బంగారం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి..

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

పరిగి, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :

నమ్మించి మోసం చేసిన దొంగల ముఠా గుర్తు రట్టు చేసిన పోలీసులు తక్కువ ధరకు బంగారం ఇస్తామని అపరిచిత వ్యక్తులు చెప్పిన మాటలను నమ్మి, బంగారానికి సంబంధించిన పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు చెల్లిస్తే ఎలా మోసపోయే అవకాశం ఉందో ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం తొండపల్లి గ్రామానికి చెందిన కంద్యానం రామస్వామి "శ్రీ మాత టైలరింగ్, లేడీస్ కార్నర్" పేరుతో దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఒక మహిళ తరచుగా దుకాణానికి రావడంతో ఆమెతో పరిచయం ఏర్పడింది. అనంతరం ఆమెతో పాటు మరికొందరు వ్యక్తులు రామస్వామికి పరిచయమై, తమ వద్ద పెద్ద మొత్తంలో బంగారం ఉందని, అత్యవసరంగా డబ్బు అవసరం ఉన్నందున మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకే బంగారం ఇస్తామని నమ్మించారు. ?బాధితుడికి అనుమానం రాకుండా ముందుగా చిన్న పరిమాణంలో అసలైన బంగారం ముక్కను చూపించారు. దానిని పరీక్షించుకోవచ్చని చెప్పడంతో రామస్వామి షాబాద్, లాల్ పహాడ్, ప్రాంతాల్లోని బంగారు దుకాణాలకు తీసుకెళ్లి పరీక్షించగా అది బంగారమేనని నిర్ధారణ అయింది. దీంతో నిందితులపై ఆయనకు మరింత నమ్మకం ఏర్పడింది. ?ఈ నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్న నిందితులు తమ వద్ద ఇంకా పెద్ద మొత్తంలో బంగారం ఉందని, తక్కువ ధరకే ఇస్తామని చెప్పి బాధితుడిని నమ్మించారు. 07-09-2026న తొండపల్లి గ్రామానికి వచ్చిన నిందితులు బంగారం ఇస్తామని చెప్పి




రామస్వామి నుంచి మూడు లక్షల రూపాయల నగదును తీసుకున్నారు. అనంతరం బంగారంతో కూడిన వస్తువును అందజేశారు. అయితే దానిని బంగారు దుకాణంలో పరీక్షించగా అది నకిలీ బంగారం అని తేలింది. మోసపోయానని తెలుసు కున్న బాధితుడు వెంటనే పరిగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఈ కేసును సీరియస్‌గా తీసుకుని నిందితులను గుర్తించి అరెస్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీకృత అపరాధ పరిశోధన విభాగం (సి.సి.ఎస్.) ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ ఆధ్వర్యంలో సి.సి.ఎస్. సిబ్బంది, పరిగి పోలీసులు సమన్వయంతో సాంకేతిక ఆధారాలు, ఫోన్ సంబంధిత సమాచారం, నిందితుల కదలికలను విశ్లేషించి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా, ముప్పాళ్ల పోలీసు స్టేషన్ పరిధిలోని మాదాల గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. ?ఈ కేసులో బండారు నాగభూషణం (40), తమ్మిశెట్టి నాగరాజు (45), దేవళ్ల శివమ్మ (50), బండారు నాగలక్ష్మి (30) లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదు, నకిలీ బంగారం బిస్కెట్లు, నేరానికి ఉపయోగించిన సుత్తె, శణాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చట్టప్రకారం నేడు అరెస్ట్ చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, "మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు బంగారం ఇస్తామని ఎవరైనా అపరిచిత వ్యక్తులు చెబితే వెంటనే నమ్మవద్దు. బంగారం కొనుగోలు చేసే ముందు గుర్తింపు పొందిన బంగారు వ్యాపారి లేదా నిపుణుడి వద్ద నాణ్యతను మాత్రమే కాకుండా, మీరు కొనుగోలు చేస్తున్న వస్తువు నిజమైన బంగారమేనా అనే విషయాన్ని కూడా పూర్తిగా నిర్ధారించుకోవాలి. సరైన ధృవీకరణ లేకుండా పెద్ద మొత్తంలో నగదు చెల్లించవద్దు. అనుమానాస్పద లావాదేవీలు లేదా మోసం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని సూచించారు. కేసును చేధించిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ,

రామన్నపేట ఎంఈఓ తంగెళ్ల సురేందర్ రెడ్డి కి అరుదైన గౌరవం

యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

/రామన్నపేట, అక్టోబర్ 07:



రామన్నపేట మండల విద్యాశాఖాధికారి గా విధులు నిర్వహిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమన్వయంతో నిత్యం కృషి చేస్తూ రామన్నపేట మండలానికి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్న తంగెళ్ల సురేందర్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది.యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఆయనకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు ఈ కార్యక్రమములో ప్రదాన కార్యదర్శి కె రవీందర్, ట్రెజరీ గా పల్వాయి వెంకటయ్య , రాష్ట్ర కౌన్సిలర్ వేణుగోపాల్ , నిర్మల , కనక రాజుమాజి అధ్యక్షులు మాగీ సురేష్ రెడ్డియాదాద్రి జిల్లా రామన్నపేట మండలం గె జిటెడ్ఉపాధ్యాయులు పాల్గొన్నారు నిత్య కృషిశీలి, కార్యదీక్షాపరులు, నిత్య చైతన్యశీలిగా పేరుగాంచిన సురేందర్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని, మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని రామన్నపేట ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..

- అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ..

- విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా పోలీసులు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :

డిజిటల్ కాలంలో అంతర్జాల భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ఖాళీ సమయాల్లో చేసే ఉద్యోగాలు మరియు ఆన్‌లైన్ కొనుగోళ్ల మోసాల పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచాలకులు శిఖా గోయల్ ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైబర్ జాగృక్త దినోత్సవ కార్యక్రమంలో భాగంగా... జిల్లా పోలీసు ఉన్నతాధికారి డి.జానకి సూచనలతో మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థినులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప పోలీసు సంచాలకులు వెంకటేశ్వర్లు, సైబర్ నేరాల విభాగం ఉప పోలీసు సంచాలకులు గిరి కుమార్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక



అంశాలపై అవగాహన కల్పించారు.?ప్రస్తుత కాలంలో నేరగాళ్లు అంతర్జాలం ద్వారా మోసాలకు పాల్పడటం, ఇళ్ల వద్దే ఉద్యోగాల పేరుతో నమ్మించడం, నకిలీ ఉద్యోగాల ఆశ చూపడం, వేరే వ్యక్తులుగా నకలు వేసి మోసగించడం, ఫోన్ కాల్స్ మరియు సందేశాల ద్వారా నిలువునా ముంచడం వంటి పద్ధతులు పాటిస్తున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద అనుసంధానాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ నొక్కకూడదని హెచ్చరించారు. అలాగే రహస్య సంఖ్యలు, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, సంకేత పదాలను ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు.?కంప్యూటర్ తెర ద్వారా వివిధ రకాల సైబర్ నేరాలు, వాటిని అమలు చేసే తీరు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. అనంతరం సైబర్ నేరాల నివారణపై రూపొందించిన చిత్రపత్రాలను ప్రదర్శించి, విద్యార్థుల చేత సైబర్ భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. తాము నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, సమాజానికి తెలియజేసి అందరినీ అప్రమత్తం చేయాలని విద్యార్థులకు సూచించారు.ఒకవేళ ఎవరైనా మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ నేరాల సహాయ కేంద్రానికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో 300 మంది కళాశాల విద్యార్థులు, కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, సైబర్ నేరాల విభాగం ఉప నిరీక్షకులు శ్రావణ్ కుమార్ సిబ్బంది, , పాల్గొన్నారు.

గురువారం,
అక్టోబర్ 08, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
4

చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయరపు శివ:



చిట్యాల అక్టోబర్ 7 :
చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల పట్టణానికి చెందిన జయారపు శివ ఎన్నికైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత బుధవారం ప్రకటించారు. ఈ సం దర్భంగా జయరపు శివ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన నియామ కానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పున్న కైలేష్ నేత,నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేము ల వీరేశం కు మరియు చిట్యాల మండల అధ్యక్షు లు జడల చిన్న మల్లయ్య పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు...

నిజాయితీని చాటుకున్న సీపీఐ జిల్లా నాయకుడు అశోక్

దొరికిన ఫోన్ చేర్యాల పోలీసులకు అందజేత

చేర్యాల అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఓ గుర్తు తెలియని మొబైల్ ఫోన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కు బుధవారం దొరికింది. అట్టి మొబైల్ ఫోన్ ను వెంటనే చేర్యాల పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి ఏఎస్ఐ సదాశివ రావు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. మానవత్వంతో నిజాయితీ చాటుకున్న అశోక్ ను చేర్యాల పోలీసులు అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీయగా వేచరేణి గ్రామానికి చెందిన చామంతుల సుధాకర్ గా గుర్తించారు. యజమానిని స్టేషన్ కు పిలిపించి ఫోన్ అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం



తుర్కపల్లి , అక్టోబర్ 7 తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిప్పింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిప్పింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు

సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం



తుర్కపల్లి , అక్టోబర్ 7 తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిప్పింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిప్పింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు

పరిగిలో ఏరులై పారుతున్న కల్తీ కల్లు..

- మామూళ్ల మత్తులో జోగుతున్న పరిగి ఎక్సైజ్ అధికారులు
- ప్రశ్నిస్తే "స్వచ్ఛమైనదే" అంటూ సర్టిఫికెట్లు ఇస్తున్న ఎక్సైజ్ సీఐ
- నిద్రమత్తు వీడని జిల్లా ఎక్సైజ్ లఅధికారులు..



పరిగి, అక్టోబర్ 08 (తెలంగాణ డైలీ న్యూస్) :
రాజ్యమేలుతున్న కల్తీ కల్లు వ్యాపారం పిర్యాదు చేసినా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు, సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులు, జిల్లా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు, వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో కేవలం ధనా ర్జనే ధ్యేయంగా, సామాన్యుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాగుతున్న కల్తీ కల్లు దందా రోజురోజుకూ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. కేవలం డబ్బు సంపాదన కోసమే కల్తీ రాయుళ్ళు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారు. సహజ సిద్ధమైన కల్లులో ప్రాణాలను హరించే అత్యంత ప్రమాదక రమైన రసాయనాలు, ప్రాణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ నిస్సిగ్గుగా విక్రయాలు సాగిస్తున్నారు. ఈ విషపూరిత కల్లు తాగి నిత్యం ఎంతోమంది అమాయకులు తీవ్ర అనారోగ్యాలపాల వుతుంటే, మరికొందరు మానసిక స్థితిని పూర్తిగా కోల్పోయి పిచ్చివారై రోడ్డున పడుతున్నారు. ఇళ్లల్లో సంసారాలు ఛిన్నాభిన్న మవుతున్నా, కుటుంబాలు అనాథలవుతున్నా కల్తీ వ్యాపారుల గుండెల్లో ఏమాత్రం కనికరం కలగడం లేదు. కేవలం కాసుల కక్కుర్తి కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఈ మృగాళ్ల దందా పల్లె పల్లెకూ పాకిందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– ప్రజా ప్రతినిధుల మాట అంటే ఎక్సైజ్ సిఐకి లెక్క లేదా..

కల్తీ కళ్ళు అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఎక్సైజ్ శాఖ సీఐకి అనేక సార్లు ఫిర్యాదు చేసిన లెక్క చేయడం లేదంటూ మండిపడిన 15వ వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ కే. నరేష్ ఎక్సైజ్ శాఖ సీఐపై తీవ్ర ఆరోపణలు చేస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ఇళ్ల మధ్యలో వెలసిన కల్తీ కల్లు దుకాణాల వల్ల మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. మేము ప్రజా ప్రతినిధులుగా స్పందించి, కల్తీ కల్లు డిపోలను ఇళ్ల మధ్య నుంచి తొలగించి బహిరంగ ప్రదేశాలకు తరలించాలని ఎక్సైజ్ సీఐకి అనేకసార్లు వినతి పత్రాలు అందజేశాము. కానీ, మా ఫిర్యాదులను, విజ్ఞప్తులను ఆయన కనీసం లెక్కచేయడం లేదు. పైగా బాధితులు వచ్చి నిలదీస్తే, అది కల్తీ కల్లు కాదని, స్వచ్ఛమైన కల్లే అంటూ ఎక్సైజ్ సీఐయే స్వయంగా సర్టిఫికెట్లు ఇస్తూ కల్తీ వ్యాపారులకు కొమ్ముకాస్తు న్నారు. నెలవారీ మామూళ్లకు అలవాటుపడి నందుకే అధికారు లు ఈ విధంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారు" అంటూ వారు ఎక్సైజ్ సీఐ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

– దారి తప్పుతున్న యువత

పట్టణ కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలోనూ ఉదయం ఆరు గంటల నుంచే ఈ కల్తీ మత్తు పదార్థాల కల్లు విక్రయాలు ఏరులై పారుతున్నాయి. రాత్రి పదకొండు గంటల వరకు నిరంతరం ఈ దందా నిర్భయంగా కొనసాగుతూనే ఉంది. కష్టపడి బతికే కూలీ లు, దారి తప్పి తిరుగుతున్న యువత ఈ విష సంస్కృతికి బానిస లవుతున్నారు. కెమికల్స్ కలిపిన ఆ కల్తీ కల్లు శరీరంలోని అవయవాలను దెబ్బతీస్తూ క్షణక్షణం ప్రాణాలను హరిస్తున్నా, రక్షించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.

– నెలవారీ ముడుపులకు అలవాటు పడ్డ ఎక్సై శాఖ అధికారులు

ప్రతి నెలా భారీగా ముడుపులు అందుతుండటంతో కల్తీ వ్యాపా రులకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తి అభయం ఇస్తున్నారు. పట్టణంలో ఇళ్ల మధ్యలోనే విచ్చలవిడిగా ఈ డిపోలు నడుస్తున్నా, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదు. గ్రామస్థులు, కౌన్సిలర్లు ఎక్కడికక్కడ వినతి పత్రాలు ఇస్తున్నా అధికారులు వాటిని బుట్టదాఖలు చేస్తున్నారు. ఆఖరికి బాధితులు నిలదీస్తే "అది స్వచ్ఛమైన కల్లే" అంటూ అధికారులే వారికి సర్టిఫికెట్లు ఇస్తూ కాపలా కాస్తున్నారు.

– ఇటువైపు కన్నెత్తి చూడని జిల్లా అధికారులు

ఎన్నిసార్లు వార్తలు రాసినా జిల్లా అధికారుల్లో కనీస చలనం లేకపోవడంతో, ధనార్జనే లక్ష్యంగా పెట్టుకున్న ఈ కల్తీ కల్లు మాఫియా మరింత రెచ్చిపోయి ప్రజల ప్రాణాలను బలిగొంటోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి బాధితులు నేరుగా ఫిర్యాదులు చేస్తున్నా, పైసల మత్తులో జోగుతున్న అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర ఎక్సైజ్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, పరిగి నియోజకవర్గంలో ప్రాణాలను హరిస్తున్న ఈ కల్తీ కల్లు దందాపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై, కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రైతు కన్నీళ్లకు కరెంట్ కోతలే కారణమా?

- త్రీ ఫేస్ కోతలతో ఎండుతున్న పంటలు.. పెట్టుబడి కళ్లముందే బూడిద
- ఐదెకరాల కౌలు పాలంలో రైతు దుబాషి భాస్కర్ ఆవేదన
- నీరు కోసం ఎదురుచూపులు.. పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు



దౌల్తాబాద్ అక్టోబర్ 7
ఆరుగాలం కష్టపడితేనే అన్నం పండుతుంది. చెమట చిందిస్తేనే పంట చేతికొస్తుంది. కానీ పంటకు కీలక సమయంలో నీరందకపోతే ఆ కష్టం అంతా వృథానే! ప్రస్తుతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు దౌల్తాబాద్ చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు దుబాషి భాస్కర్. ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న ఆయనకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెద్ద సమస్యగా మారాయి. సమయానికి నీరందక పొలంలో పంట నెర్రెలు బారుతోంది. చేతికొచ్చే దశలో ఉన్న పంట కళ్లముందే వాడిపోతుంటే.. రైతు మాత్రం నిస్సహాయంగా చూస్తుండాల్సిన పరిస్థితి నెలకొంది.

కరెంట్ కోసం కళ్లప్పగించి..

చందాయిపేట, చెట్ల నర్సంపల్లి గ్రామాల శివారులోని వ్యవసాయ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరా కీలకం. బోరు మోటార్లపైనే ఆధారపడి పంటలకు నీరందిస్తున్నారు. త్రీ ఫేస్ సరఫరా అందుబాటులో ఉన్నప్పుడే మోటార్లు నడిపి పొలాలకు నీరు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో రైతుల పరిస్థితి దయనీయంగా



మారుతోంది. కరెంట్ వస్తుందేమోనని మోటారు వద్ద ఎదురుచూడటం. వచ్చిన వెంటనే పొలానికి పరుగులు తీయడం. మళ్లీ ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. ఈ ఎదురుచూపుల మధ్య పంట మాత్రం నీటి కోసం విలవిల్లాడుతోంది.

నెర్రెలు బారిన చేను..

ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకున్న భాస్కర్ పంట సాగు కోసం ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టాడు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో పాటు కౌలు భారం కూడా ఉంది. పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నాడు. సమయానికి నీరు అందక పొలంలో నేల నెర్రెలు బారుతోంది. పంటకు నీటి అవసరం ఉన్న సమయంలోనే విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంట వాడిపోతోందని రైతు వాపోతున్నాడు. పంటను కాపాడుకునేందుకు ఇంతకాలం కష్టపడ్డాం. ఇప్పుడు నీరు పెట్టే సమయంలో కరెంట్ లేకపోతే ఏం చేయాలి? అని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.కౌలు రైతు పరిస్థితి మరింత భారంగా ఉంటుంది. భూమి తనది కాదు. పంట నష్టం వచ్చినా కౌలు మాత్రం చెల్లించాల్సిందే. పంట బాగా పండితేనే పెట్టుబడి తిరిగి వస్తుంది. ఆదాయం మిగులుతుంది. అదే పంట దెబ్బతింటే అప్పులు, కౌలు, పెట్టుబడుల భారం రైతు నెత్తినే పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పంట చేతికొచ్చే దశలో విద్యుత్ సమస్య తలెత్తడం కౌలు రైతులను కలవరపెడుతోంది.

నీరు పెట్టలేకపోతున్నా.. పంటను కాపాడుకోలేకపోతున్నా..

పొలంలో పంట పరిస్థితిని చూసినప్పుడల్లా భాస్కర్ ఆవేదనకు గురవుతున్నాడు. ఒకవైపు పెట్టిన పెట్టుబడి. మరోవైపు పంటను కాపాడుకోవాలన్న తపన. కానీ నీరందించేందుకు విద్యుత్ సరఫరా సహకరించకపోవడంతో రైతు చేతులు కట్టేసినట్లవు తోంది.చేతికొచ్చిన పంటకు చివరి దశలో నీరు అందక ఎండిపోతే. రైతు చేసిన ఆరుగాలం శ్రమకు విలువ ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి..

వ్యవసాయానికి అవసరమైన సమయంలో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే నష్టం తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.పంట ఎండిపోతే. రైతు గుండె ఎండిపోతుంది!రైతు పొలంలో పంట మాత్రమే పెరగదు. అతని ఆశలు కూడా పెరుగుతాయి. విత్తనం వేసిన రోజు నుంచి పంట చేతికొచ్చే రోజు వరకు కుటుంబం మొత్తం ఆ పంటపైనే ఆశలు పెట్టుకుంటుంది. అలాంటి పంటకు కీలక సమయంలో నీరు అందక ఎండిపోతుంటే. ఆ బాధను భరించడం రైతుకు అంత సులభం కాదు.

జనరల్ న్యూస్

42 బంతుల్లో సెంచరీ.. రోహిత్, విరాట్ సరసన టీమిండియా కెప్టెన్



: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో శ్రేయస్ అయ్యర్ 42 బంతుల్లోనే తొలి టీ20 సెంచరీ బాదాడు. టెస్టు, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లలో సెంచరీ సాధించిన 7వ భారత ఆటగాడిగా నిలిచాడు. రోహిత్, విరాట్, గిల్ లాంటి ప్లేయర్ల రికార్డు క్లబ్‌లో శ్రేయస్ చేరాడు.

భారత క్రికెట్ అభిమానులకు శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన వినోదాన్ని పంచాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 పోరులో కళ్ళు చెదిరే ప్రదర్శనతో హోరెత్తించాడు. సునాయాసంగా సిక్సర్లు భాది, విధ్వంసకర సెంచరీతో భారత్‌ను ఒంటి చేత్తో గెలిపించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో సెంచరీలు సాధించిన అత్యంత అరుదైన భారత దిగ్గజాల జాబితాలో శ్రేయస్ అయ్యర్ పేరు ముద్రించుకున్నాడు.

కేవలం 42 బంతుల్లోనే శతకంవెస్టిండీస్ విధించిన 172 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రేయస్ అయ్యర్ పూనకం వచ్చినట్లు ఆడాడు. కేవలం 42 బంతుల్లోనే తన తొలి టీ20 అంతర్జాతీయ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 237.21 స్ట్రైక్ రేట్‌తో 102 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. ఇషాన్ కిషన్ చక్కటి సహకారం అందించడంతో టీమిండియా 15వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఊదేసింది.మూడు ఫార్మాట్లలో సెంచరీల ప్రయాణం ఇదేశ్రేయస్ అయ్యర్ అంతర్జాతీయ వన్డేల్లో తొలి సెంచరీని 2020 ఫిబ్రవరి 5న న్యూజిలాండ్‌పై హ్యామిల్టన్‌లో సాధించాడు. ఆ తర్వాత టెస్టుల్లో అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్‌లోనే (2021 నవంబర్ 25) సెంచరీ బాదాడు. ఇప్పుడు టీ20ల్లో కూడా సెంచరీ బాది, మూడు ఫార్మాట్లలో సెంచరీల మైలురాయిని చేరుకున్న సువర్ణ అధ్యాయాన్ని పూర్తి చేశాడు.

రాడనుకున్నారా.. రాలేడనుకున్నారా.. 4 ఏళ్ల తర్వాత టీమిండియాలోకి భువీ రీఎంట్రీ..!



టీమిండియా టీ20 జట్టులో ఊహించని రీఎంట్రీ చోటుచేసుకుంది. న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల ు20× సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన ఈ స్క్వాడ్‌లో అనుభవజ్ఞుడైన పేసర్ భువనేశ్వర్ కుమార్)కు చోటు దక్కింది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత అతడు మళ్లీ భారత టీ20 జట్టులోకి వచ్చాడు. మరోవైపు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కు విశ్రాంతి ఇచ్చారు. సైడ్ స్ట్రెయిన్ గాయం కారణంగా ఇటీవల జట్టుకు దూరమైన వరుణ్ చక్రవర్తి పూర్తి ఫిట్‌నెస్ సాధించి తిరిగి స్క్వాడ్‌లోకి వచ్చాడు.

నాలుగేళ్ల తర్వాత భువీ రీఎంట్రీ..న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికైన జట్టులో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న పేరు భువనేశ్వర్ కుమార్. 36 ఏళ్ల రైట్ ఆర్మ్ పేసర్ చివరిసారిగా 2022లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ సమయంలో భారత జట్టులో కనిపించాడు.ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన భువీ.. ు20 ఫార్మాట్‌లో తన ప్రభావాన్ని కొనసాగించాడు. ముఖ్యంగా ఖూఆలో అతడి ప్రదర్శన సెలెక్టర్లను ఆకట్టుకుంది. గత రెండు ఖూఆ సీజన్లలో =జదీ టైటిల్ విజయాల్లో భువనేశ్వర్ కీలక పాత్ర పోషించినట్లు ఇచ్చిన వివరాలు పేర్కొంటున్నాయి.గత 30 ఇన్నింగ్స్‌ల్లో భువనేశ్వర్ 45 వికెట్లు పడగొట్టాడు. 2026 ఖూ ు20 లీగ్‌లోనూ 14 వికెట్లు తీసుకోవడంతో సెలెక్టర్ల దృష్టిని మరోసారి ఆకర్షించాడు. ఫలితంగా ఇప్పుడు భారత జట్టులోకి అతడికి కమ్‌బ్యాక్ దక్కింది.బుమ్రాకు విశ్రాంతి.. వరుణ్‌కు ఛాన్స్..న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేయలేదు. రాబోయే ఖాణ×లపై దృష్టి పెట్టే ప్రణాళికలో భాగంగానే అతడికి టీ20ల్లో విశ్రాంతి ఇచ్చినట్లు సమాచారం.ఇక వరుణ్ చక్రవర్తి పూర్తి ఫిట్‌నెస్ సాధించి టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. సైడ్ స్ట్రెయిన్ గాయం కారణంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌తో పాటు ఆసియా క్రీడలకు కూడా అతడు దూరమయ్యాడు. ఇప్పుడు న్యూజిలాండ్ సిరీస్‌తో తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టనున్నాడు.శ్రేయస్ అయ్యర్ కెప్టెన్..న్యూజిలాండ్‌తో ఐదు ు20×లకు శ్రేయస్ అయ్యర్ (ూత్పతీవఎుం

ఏం క్యాచ్ రా ఛోటా ప్యాకెట్..

ముగియలేదు. బౌండరీ రోప్‌కు చాలా దగ్గరగా ఉన్న ఇషాన్.. క్యాచ్ తీసుకున్న తర్వాత తన శరీరం రోప్‌ను తాకకుండా అద్భుతమైన బ్యాలెన్స్ చూపించాడు. ఒక క్షణం



లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియం వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి ు20×లో ఇషాన్ కిషన్ అద్భుత ఫీల్డింగ్‌తో మెరిశాడు. బౌండరీకి సమీపంలో దూసుకెళ్లి, నేలపై స్లైడ్ చేస్తూ అతడు అందుకున్న క్యాచ్ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో మాథ్యూ ఫోర్డ్ కొట్టిన బంతిని ఇషాన్ రెండు చేతులతో ఒడిసిపట్టాడు. క్యాచ్ పూర్తి చేసిన వెంటనే ఇషాన్ ముఖంలో కనిపించిన ఆశ్చర్యమే ఆ ప్రయత్నం ఎంత కష్టమైనదో చెప్పింది. అంతేకాదు, అతడు వికెట్ కీపింగ్ గ్లోవ్స్ కూడా ధరించి లేదు. సంజూ శాంసన్ కీపింగ్ చేస్తుండటంతో ఫీల్డర్‌గా ఉన్న ఇషాన్ ఈ అద్భుతాన్ని సాధించాడు.బౌండరీ దగ్గర ఇషాన్ కిషన్ సూపర్ క్యాచ్..వెస్టిండీస్ ఇన్నింగ్స్ 15వ ఓవర్‌లో ఈ అద్భుత ఘటన చోటుచేసుకుంది. కుల్దీప్ యాదవ్ వేసిన బంతిని మాథ్యూ ఫోర్డ్ () డీప్ మిడ్ వికెట్ వైపు బలంగా కొట్టాడు.అసలు పరీక్ష అక్కడితో ఆలస్యమైనా క్యాచ్ చేజారే అవకాశం ఉన్న పరిస్థితిలో అతడు టైమింగ్‌ను పర్ఫెక్ట్‌గా కలిపాడు.గ్లోవ్స్ లేకుండానే అద్భుతం..

ఈ క్యాచ్‌ను మరింత ప్రత్యేకంగా మార్చిన అంశం ఇషాన్ కిషన్ వికెట్ కీపింగ్ గ్లోవ్స్ ధరించి లేకపోవడం. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.అయినా ఇషాన్ తన సహజమైన హ్యాండ్ స్కిల్స్‌తో బంతిని కంట్రోల్ చేశాడు. క్యాచ్ పూర్తయిన తర్వాత ఇషాన్

హోమ్ లోన్ ఐం ప్రాపర్టీ లోన్.. మీకు ఏది బెస్ట్..? ఈ చిన్న తప్పులతో జేబుకు చిల్లే..!



మనిషి జీవితంలో ఆర్థిక భద్రతను నిర్మించుకోవడంలో స్థిరాస్తుల కొనుగోలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికో లేదా ఇప్పటికే ఉన్న ఆస్తుల విలువ ఆధారంగా తక్షణ అవసరాలకు డబ్బుల కోసం బ్యాంకులు ప్రధానంగా రెండు రకాల లోన్ సౌకర్యాలను అందిస్తున్నాయి. అవే హోమ్ లోన్, ప్రాపర్టీ లోన్. ఈ రెండింటి నిబంధనలు పూర్తిగా వేర్వేరు కాబట్టి మీ ప్రస్తుత అవసరానికి తగినదాన్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. హోమ్ లోన్ అనేది కొత్తగా ఒక ఇంటిని, ప్లాట్‌ను కొనడానికి లేదా సొంత స్థలంలో నూతన ఇళ్లు నిర్మించుకోవడానికి మాత్రమే బ్యాంకులు మంజూరు చేసే లోన్. దీనిని పొందడానికి దరఖాస్తుదారుడికి మెరుగైన క్రెడిట్ స్కోర్‌తో పాటు లోన్ సకాలంలో చెల్లించగల స్థిరమైన ఆదాయం ఉండటం తప్పనిసరి. బ్యాంకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ కారణంగా హోమ్ లోన్లకు వడ్డీ రేట్లు తక్కువగా ఉండటంతో పాటు 20 నుంచి 30 సంవత్సరాల వరకు సుదీర్ఘ కాలవ్యవధిలో రీపేమెంట్ చేసుకునే వెసులుబాటు లభిస్తుంది.

మరోవైపు ఆస్తిపై లోన్ అనేది ఇప్పటికే మీ పేరిట ఉన్న నివాస లేదా వాణిజ్య స్థలాన్ని బ్యాంకు వద్ద తాకట్టు పెట్టి నగదు పొందే పద్ధతి. ఇందులో వచ్చే నిధులను ఇంటి నిర్మాణానికే కాకుండా వ్యాపార విస్తరణ, ఉన్నత చదువులు, వివాహ ఖర్చులు లేదా అత్యవసర వైద్య ఖర్చుల వంటి ఏ అవసరానికైనా ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉపయోగించుకోవచ్చు. అయితే ఈ లోన్‌లో మీ ఆస్తి మార్కెట్ విలువను బట్టి మాత్రమే డబ్బులు వస్తాయి. ఉదాహరణకు మీ ఆస్తి విలువ రూ.1 కోటి ఉంటే బ్యాంకు రూల్స్ ప్రకారం రూ. 50 లక్షల నుండి రూ. 70 లక్షల వరకే లోన్ లభిస్తుంది తప్ప పూర్తి కోటి రూపాయలు ఇవ్వరు. ఈ రెండింటిలో ఏది మీకు సరైనదో తేల్చుకోవడానికి మీ అవసరమే గీటురాయి. మీరు కొత్తగా ఇంటిని తీసుకోవడం లేదా సొంత స్థలంలో కట్టుకోవాలనుకుంటే తక్కువ వడ్డీకే లభించే హోమ్ లోన్ బెస్ట్ ఆప్షన్. అలా కాకుండా ఇప్పటికే మీ వద్ద ఉన్న ఫ్లాట్ లేదా ఖాళీ స్థలాన్ని ఉపయోగించి కొత్త వ్యాపారం ప్రారంభించాలన్నా, లేదా పెద్ద మొత్తంలో డబ్బు అవసరమైనా దాన్నిపై లోన్ తీసుకోవడం సరైన అవుతుంది.

మ్యాచ్ మధ్యలో డేటా అయిపోందా? నో టెన్షన్.. రూ. 50 లోపు 5 ఉత్తమ డేటా బూస్టర్ ప్లాన్‌లు!



భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని తొలి టీ20 మ్యాచ్ జరుగుతోంది. అక్టోబర్ 6న, లక్నోలోని ఎకానా స్టేడియంలో జరుగుతోంది. అయితే మ్యాచ్‌లు చూస్తున్న సమయంలో డేటా అయిపోతుంటుంది. రోజువారీ ఇంటర్నెట్ వాడకం కారణంగా చాలా మంది తమ రోజువారీ 1.5+దీ లేదా 2+దీ కోటాను దాదాపుగా పూర్తి చేసి ఉంటారు. లైవ్ స్ట్రీమింగ్ సమయంలో బఫరింగ్ లేదా "డేటా ఓవర్" సందేశాలు మ్యాచ్ ఆనందాన్ని పాడు చేస్తాయి. అందుకే డేటా బూస్టర్ ప్లాన్‌ను పరిగణించండి. రిలయన్స్ జియో రూ.50 కంటే తక్కువ ధరకే అనేక సరసమైన డేటా బూస్టర్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ మ్యాచ్ కోసం మీకు ఉత్తమంగా సరిపోయే ఐదు డేటా ప్యాక్‌లను ఇప్పుడు చూద్దాం..జియో రూ.11 ప్లాన్:ఒకవేళ మ్యాచ్ చివరి ఓవర్ల ఉత్కంఠభరితమైన దశకు చేరుకున్నప్పుడు, డేటా అయిపోయిందని స్క్రీన్‌పై అకస్మాత్తుగా ఒక పాప్-అప్ కనిపిస్తే, ఈ ప్లాన్ మీకు పెద్ద ఆసరాగా నిలుస్తుంది. కేవలం రూ. 11తో చేసే ఈ రీఛార్జ్, ఒక గంట వ్యాలిడిటీతో 10 +దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఎలాంటి అంతరాయం లేదా బఫరింగ్ లేకుండా మ్యాచ్ చివరి 30 నుండి 40 నిమిషాలను హై క్వాలిటీలో చూడాలనుకునే వీక్షకులకు ఈ ప్యాక్ చాలా ఉత్తమమైనది. ఒక గంట తర్వాత లేదా డేటా కోటా పూర్తయినప్పుడు ఇంటర్నెట్ 64 ఖఎజూం వేగంతో కొనసాగుతుంది జియో రూ.19 ప్లాన్:ఒకవేళ మీ ఫోన్‌లో ఆ రోజుకు సరిపడా కొంత డేటా ఇప్పటికే మిగిలి ఉండి, మ్యాచ్ ముగిసేలోపు అది అయిపోతుందని మీరు భావిస్తే, రూ.19 ప్లాన్ అత్యంత పొదుపైన ఎంపిక కావచ్చు. ఈ ప్యాక్ 1 రోజు వ్యాలిడిటీతో 1+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. 480జూ లేదా 720జూలో మ్యాచ్ చూస్తూ, చివరి కొన్ని ఓవర్లను స్ట్రీమ్ చేయడానికి కొద్దిపాటి బ్యాకప్ మాత్రమే అవసరమైన వినియోగదారులకు ఇది చాలా అనువైనది. కోటా అయిపోయిన తర్వాత కూడా 64 ఖఎజూం వేగంతో అపరిమిత కనెక్టివిటీ కొనసాగుతుంది.జియో రూ.29 ప్లాన్:ఒకవేళ మీరు ఆ రోజుకి కేటాయించిన డేటా కోటాను దాదాపుగా వాడేసి, మొత్తం 20 ఓవర్ల మ్యాచ్‌ను మీ ఫోన్‌లోనే మొదలు నుండి చివరి వరకు చూడాలనుకుంటే, రూ.29 ప్యాక్ మీకు ఉత్తమంగా సరిపోవచ్చు. ఇది 2 రోజుల వ్యాలిడిటీతో మొత్తం 2+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. సాధారణంగా, 720జూ ఎణ క్వాలిటీలో 3-3.5 గంటల ు20 మ్యాచ్ చూడటానికి సుమారు 1.8+దీ నుండి 2+దీ డేటా ఖర్చవుతుంది. అందువల్ల ఈ ప్లాన్ మీరు మ్యాచ్‌ను పూర్తి చేయడంతో పాటు, మరుసటి రోజు కోసం కొంత డేటాను బ్యాకప్‌గా ఉంచుకోవడానికి కూడా వీలు కల్పిస్తుంది.జియో రూ.39 ప్లాన్:

మ్యాచ్ చూడటమే కాకుండా మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా రీల్స్, స్కోర్‌కార్డ్ విశ్లేషణ, అర్ధరాత్రి వీడియో స్ట్రీమింగ్‌ను కూడా ఆస్వాదించాలనుకునే వారికి రూ. 39 ప్లాన్ ఉత్తమమైన ఎంపిక. ఈ ప్యాక్ 3 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. రోజుకు 3 +దీ చొప్పున మొత్తం

అతి తక్కువ రీఛార్జ్‌తో ఇప్పుడు 380 రోజుల వ్యాలిడిటీ..



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) తన వినియోగారులకు తక్కువ ధరల్లో అద్భుతమైన ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. సాధారణంగా ఈ ప్లాన్‌కు 365 రోజుల వ్యాలిడిటీ ఉన్నప్పటికీ, శుభవార్త ఏమిటంటే, ఇప్పుడు కంపెనీ అదనపు వ్యాలిడిటీని అందిస్తోంది. అంటే ఇప్పుడు ఇది మొత్తం 380 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ ప్లాన్‌లో లభించే ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం.బిఎస్ఎన్ఎల్ రూ. 2399 ప్లన్:దీూచీూ ఒక సంవత్సర కాలానికి రూ. 2,399 కే చవకైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందిస్తోంది. సాధారణంగా ఈ ప్లాన్ వ్యాలిడిటీ 365 రోజులు ఉండగా, కంపెనీ ఇప్పుడు అదనంగా 15 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. దీంతో మొత్తం వ్యాలిడిటీ 380 రోజులకు చేరుకుంది. ధర, వ్యాలిడిటీ వ్యవధి ఆధారంగా, ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు రూ. 6.31 అవుతుంది.ఇప్పుడు మీకు 30+దీ అదనపు డేటా లభిస్తుంది:ఈ ప్లాన్ వ్యాలిడిటీ వ్యవధిని పొడిగించడంతో పాటు, అందించే డేటా పరిమాణాన్ని కూడా పెంచారు. ఈ ప్లాన్ కింద వినియోగదారులకు రోజుకు 2+దీ డేటా లభిస్తుంది. అంటే మొత్తం 380 రోజుల వ్యాలిడిటీతో, వినియోగదారులు ఈ కాలంలో మొత్తం 760+దీ డేటాను పొందుతారు. ఇది గత 365 రోజుల 730+దీ పరిమితి కంటే అదనంగా 30+దీ డేటా.ఈ ప్లాన్ తన వినియోగదారులకు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాలింగ్‌ను అందిస్తుంది. దీనివల్ల వారు ఏ నెట్‌వర్క్‌లోనైనా తమకు కావలసినంత సేపు మాట్లాడుకోవచ్చు. ఇందులో రోజుకు 100 ూమీలు కూడా ఉంటాయి. అంటే 380 రోజుల వ్యాలిడిటీతో, వినియోగదారులు మొత్తం 38,000 ూమీలను పంపవచ్చు. ఇది పరిమిత కాల ఆఫర్ అని దీూచీూ తన శ (ట్విట్టర్) పోస్ట్‌లో ప్రకటించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి అక్టోబర్ 15 వరకు చెల్లుబాటులో ఉంటుంది. అంటే, అదనపు వ్యాలిడిటీ పీరియడ్ పొందడానికి మీరు అక్టోబర్ 15 లోపు రీఛార్జ్ చేసుకోవాలి. ఈ తేదీ తర్వాత ప్లాన్ దాని సాధారణ 365 రోజుల వ్యాలిడిటీ పీరియడ్‌కు తిరిగి మారిపోతుంది. మీరు అదనపు వ్యాలిడిటీ పీరియడ్‌ను పాత ధరకే పొందాలనుకుంటే వెంటనే ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోండి.

వినియోగదారులు ఈ ప్లాన్‌ల వివరాలను తమ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్ లేదా బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్-కేర్ యాప్ నుండి పొందవచ్చు. 1800-180-1503 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా కూడా వినియోగదారులు ఈ ఆఫర్ గురించి సమాచారాన్ని పొందవచ్చని కంపెనీ తెలిపింది.

థియేటర్లలో దుమ్మురేపుతున్న చిన్న సినిమా



థియేటర్లలో దుమ్మురేపుతున్న చిన్న సినిమా.. లక్కీ ఛాన్స్ మిస్ చేసుకున్న కాంతార బ్యూటీ..కన్నడ సినీ వర్గాల్లో ఇప్పుడు ఒక చిన్న సినిమా సృష్టిస్తున్న కలెక్షన్ల సునామీ హాట్ టాపిక్‌గా మారింది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా బాక్సాఫీస్ వద్ద విడుదలైన 'ప్రేమద ఊరలి' (తెలుగులో 'ప్రేమనే ఊరిలో') చిత్రం కలెక్షన్ల వరంగా దూసుకుపోతోంది. విడుదలైన కేవలం 10 రోజుల్లోనే రూ. 16 కోట్ల వసూళ్లను సాధించి కన్నడ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఇటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి వసూళ్లతో దూసుకుపోతుంది. ఈ సినిమా ఘన విజయం సాధించిన వేళ, దర్శకుడు మనోజ్ కుమార్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రంతో సౌత్ ఇండియా వ్యాప్తంగా విశేష గుర్తింపు తెచ్చుకున్న కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్‌ను ఈ సినిమాలో నటింపజేయాలని అనుకున్నారట. దర్శకుడు మనోజ్ కుమార్, రుక్మిణి అభినయానికి పెద్ద అభిమాని కావడంతో ఈ చిత్రంలోని ఒక కీలక పాత్ర కోసం ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ సమయంలో రుక్మిణి వసంత్ వరుస సినిమాలతో బిజీగా ఉండటం, డేట్లు సర్దుబాటు కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చింది. తక్కువ బడ్జెట్ సినిమా కావడంతో కాల్ షీట్ల సమస్యలను అధిగమించలేకపోయామని మేకర్స్ తెలిపారు.రుక్మిణి వసంత్ సినిమాలో నటించలేకపోయినప్పటికీ, ఆమె ప్రభావం మాత్రం ఈ చిత్రంపై బలంగా పడింది. 'రుక్మిణి వసంత' అనే పేరు దర్శకుడికి బాగా నచ్చడంతో, కథలోని ఇద్దరు కథానాయికల పాత్రలకు 'రుక్మిణి', 'వసంత' అని నామకరణం చేశారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి మొదట అనుకున్న టైటిల్ కూడా 'రుక్మిణి వసంత' కావడ విశేషం. ఆ తర్వాత ఈ టైటిల్‌ను 'ప్రేమద ఊరలి'గా మార్చారు.

ఆ హీరో అంటే నాకు పిచ్చి.



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్రాల్లో ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించిన ఆమె.. తన అందం, అభినయంతో భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితానికీ సమయం కేటాయిస్తున్న కాజల్.. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది. ప్రస్తుతం సినిమాల్లో మహిళా పాత్రలకు, కథలో వారి ప్రాధాన్యానికి కూడా ఎక్కువ స్థానం లభిస్తోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో కాజల్‌కు ఎదురైన మరో ఆసక్తికరమైన ప్రశ్న ఆమె ఫేవరెట్ హీరో గురించి. మీకు ఇష్టమైన హీరో ఎవరు.? అని అడగ్గా.. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ పేరు చెప్పింది ఈ అందాల తార. చిన్నప్పటి నుంచే సల్మాన్ ఖాన్ అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనే తన క్రష్ అని కాజల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సినిమాల్లో మహిళా పాత్రలకు, కథలో వారి ప్రాధాన్యానికి కూడా ఎక్కువ స్థానం లభిస్తోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో కాజల్‌కు ఎదురైన మరో ఆసక్తికరమైన ప్రశ్న ఆమె ఫేవరెట్ హీరో గురించి. మీకు

: ఓటీటీలోకి వచ్చేస్తోన్న ఆనంద్, వైష్ణవి చైతన్య సూపర్ హిట్ మూవీ.



'బేబీ' వంటి మైండ్ బ్లోయింగ్ హిట్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన మూవీ 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' (జుజూఅఇ -- ఖీఱతీర్ రావఎవర్‌వతీ). సిరివెన్నెల ఎంటర్‌టైన్‌మెంట్స్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ రొమాంటిక్ డ్రామాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించారు. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. అక్టోబర్ 9, 2026 నుంచి ఈ చిత్రాన్ని డిజిటల్ స్ట్రీమింగ్‌కు తీసుకువస్తున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ , మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లిన ఒక కుర్రాడు.. అక్కడ ఎదుర్కొన్న అనుభవాలు, లవ్ అండ్ ఐడెంటిటీ క్రైసిస్, ఫస్ట్ సెమిఽమలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్నత చదువుల కోసంర్ లైఫ్ చుట్టూ ఈ కథ సాగుతుంది. ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యలతో పాటు సీనియర్ నటుడు శివాజీ, వాసుకి, కళ్యాణ్ శంకర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.మొదటి భాగంలో వచ్చే విలేజ్ , అబ్రాడ్ కామెడీ సీన్లు, ఆనంద్-వైష్ణవిల మధ్య కెమిస్ట్రీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన సంగీతం (ముఖ్యంగా "సంచారమే" పాట) , తండ్రి-కొడుకుల మధ్య వచ్చే ఎమోషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.


ఓటీటీ

ఇదెక్కడి సినిమా రా బాబూ.. ఓటీటీని షేక్ చేస్తున్న మూవీ.




ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి వచ్చాక ప్రేక్షకుల కంటెంట్ అభిరుచి పూర్తిగా మారిపోయింది. థియేటర్లలో చూడలేని సస్పెన్స్, థ్రిల్లర్, రొమాంటిక్ డ్రామాలను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూసేందుకు యూత్ బాగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే బోల్డ్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన 'పాంచాలి' మూవీ నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీకి నెట్టింట తెగ రెస్పాన్స్ వస్తుంది.ఆధునిక సమాజంలోని ఓ విచిత్ర సాంప్రదాయాన్ని జోడించి ఈ కథను రూపొందించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములు భూమి (అనుప్రియ గోయెంకా) అనే ఒకే మహిళను వివాహం చేసుకుంటారు. అయితే నగరంలో చదువుకుని ఆధునిక ఆలోచనలు ఉన్న ఐదో తమ్ముడు మాత్రం ఈ పురాతన సాంప్రదాయాన్ని పాటించడానికి తీవ్రంగా తిరస్కరిస్తాడు. ఆ ఐదో తమ్ముడిని కూడా తన వలలో వేసుకుని ఐదో భర్తగా మార్చుకోవడానికి ఆ మహిళ ఎలాంటి ప్రయత్నాలు చేసింది? ఆ కుటుంబం వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథ సాగుతుంది.ఇందులో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా తో పాటు ఆమన్ వర్మ, అవినాష్ ముఖర్జీ కీలక పాత్రల్లో నటించారు. కథలోని బోల్డ్ సీన్స్, ఉత్కంఠ రేకెత్తించే ట్విస్టులు ప్రేక్షక లోకాన్ని ఆకట్టుకుంటున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాల రన్ టైమ్ ఉన్న ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి కాకుండా ఒంటరిగా చూడటమే శ్రేయస్కరమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ఇందులో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా తో పాటు ఆమన్ వర్మ, అవినాష్ ముఖర్జీ కీలక పాత్రల్లో నటించారు. కథలోని బోల్డ్ సీన్స్, ఉత్కంఠ రేకెత్తించే ట్విస్టులు ప్రేక్షక లోకాన్ని ఆకట్టుకుంటున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాల రన్ టైమ్ ఉన్న ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి కాకుండా ఒంటరిగా చూడటమే శ్రేయస్కరమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఈఎంఐల్లో ఐఫోన్ కొంటున్నారా? అయితే ఒక్కసారి హీరో విజయ్ మాటలు



టాలీవుడ్ రౌడీ బాయ్, హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'రణబాలి'. గతంలో విజయ్ తో కలిసి ట్యాక్సీవాలా వంటి సూపర్ హిట్ సినిమాను తెరకెక్కించిన డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా చేస్తోంది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రణబాలి సినిమా ప్రమోషన్లలో విస్తృతంగా పాల్గొంటున్నారు విజయ్- రష్మిక. వరుసగా ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండకు తన స్మార్ట్‌ఫోన్ గురించి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ వంటి స్టార్ సెలబ్రిటీలు కూడా కొత్త మోడళ్లు వచ్చినా పాత ఐ ఫోన్లనే ఉపయోగిస్తున్న విషయాన్ని యాంకర్ ప్రస్తావించారు. ' మీరు కూడా మంచి సంపాదన ఉన్న నటుడే కదా.. మరి కొత్త ఐఫోన్ ఎందుకు కొనలేదు' అని విజయ్‌ని ప్రశ్నించారు. దీనికి విజయ్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ' ప్రస్తుతం నా దగ్గర ఉన్న ఫోన్ బాగానే పని చేస్తోంది. అది ఇప్పుడు నా అవసరాలను తీర్చుతున్నప్పుడు కొత్త ఫోన్ కొనాల్సిన అవసరం ఏముంది. అయినా పెద్ద హీరోలు, ప్రముఖులకు పలు సంస్థలు ఫోన్లు, గ్యాడ్జెట్లు, ఇతర ఖరీదైన వస్తువులను బహుమతులుగా ఇస్తుంటాయి. అందుకే సెలబ్రిటీలు ఉపయోగించే ప్రతి వస్తువును వారు సొంత డబ్బుచూపించుకోవడం కోసం అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయకూడదు' అని సందేశమిచ్చాడు విజయ్. ప్రస్తుతం ఈ టాలీవుడ్ హీరో కామెంట్స్ తో కొనుగోలు చేస్తారని భావించకూడదు' అని విజయ్ చెప్పుకొచ్చారుఇక ఐఫోన్ లాంటి ఖరీదైన వాటిని కొనుగోలు చేసి దాన్ని సోషల్ మీడియాలో చూపించుకోవాలనే ఆలోచనలపై కూడా విజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇంటి ఖర్చులను కూడా సరిగా నిర్వహించలేని పరిస్థితుల్లో కేవలం స్టేటస్ సింబల్ కోసం అప్పు చేసి ఖరీదైన ఫోన్ కొనడం సరైన నిర్ణయం కాదు. నిజంగా అవసరమైతేనే డబ్బు ఖర్చు చేయవచ్చు. కానీ కేవలం ఇతరులకు చూపించుకోవడం కోసం అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయకూడదు' అని సందేశమిచ్చాడు విజయ్. ప్రస్తుతం ఈ టాలీవుడ్ హీరో కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. 'ఖరీదైన ఫోన్ల కోనుగోలు విషయంలో విజయ్ ఆలోచన కరెక్టే' అని నెటిజన్లు విజయ్ కు మద్దతుగా నిలుస్తున్నారు.

ఐకానిక్ లుక్‌లో రష్మిక మందన్నా..



భారతీయ కర్నాటక సంగీత రంగంలో చెరగని ముద్ర వేసిన గానకోకిల, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి. ప్రస్తుతం ఆమె బయోపిక్ వెండితెరపైకి తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు మేకర్స్. ఈ చిత్రంలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఎంఎస్ సుబ్బులక్ష్మి పాత్రలో కనిపించనుంది. 'ఎంఎస్ -- ఎ లెగసీ ఆన్ స్క్రీన్' చిత్ర ప్రారంభోత్సవంలో రష్మిక రెండు విభిన్నమైన సాంప్రదాయ చీరల రూపాల ద్వారా, తెరపై తాను పోషించబోయే ఎంఎస్ సుబ్బులక్ష్మి గారికి నివాళులర్పించారు. అన్నింటికన్నా ఆకట్టుకున్న ముఖ్యమైన విషయం ఏంటంటే.. సుబ్బులక్ష్మి గారికీ, ఫ్యాషన్ ప్రపంచానికీ ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఆమె వేసుకునే ప్రత్యేకమైన రాయల్ బ్లూ కాంచీపురం పట్టు చీర ఎంతగా ప్రసిద్ధి చెందిందంటే.. ఆ రంగుకు ఫ్యాషన్ జగత్తులో ఏకంగా 'మీ బ్లూ' అని పేరు పడిపోయింది. భారతదేశంలో ఒక వ్యక్తి పేరిట ఒక రంగు ప్రసిద్ధి చెందడం బహుశా ఎం.ఎస్. అమ్మ విషయంలోనే జరిగింది. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అదే ట్రెడిషనల్ 'మీ బ్లూ' కాంతులతో మెరిసిపోతూ ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారికి ఘనంగా నివాళులర్పించింది.భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారి బయోపిక్ ప్రాజెక్ట్ (మీ --ూా ూావస్ఖుఎఎ శీఅ ూాఎతీవవఅ) సంబంధిత కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక మందన్నా, ప్రసిద్ధ కచేరీలలో ఎం.ఎస్. అమ్మ ధరించే సంప్రదాయ 'మీ బ్లూ' కాంచీపురం సిల్క్ చీరను ధరించి అందరి దృష్టినీ ఆకర్షించింది.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.